విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య

www.suryaa.news



ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

4-2-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 154

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# బీఆర్ఎస్ వర్సెస్ సజ్జనార్

## హైదరాబాద్ సీపీపై గులాబీ పార్టీ గరం గరం.. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ చీఫ్ గా సజ్జనార్

తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ వైరం ముదిరిన వేళ.. పోలీసు అధికారులు ఈ యుద్ధంలో పావులుగా మారుతున్నారు. ప్రత్యేకించి హైదరాబాద్ నగర కమిషనర్ వీసీ సజ్జనార్ ఇప్పుడు బీఆర్ఎస్ కు టార్గెట్ గా మారారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు సంబంధించి ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందానికి కాంగ్రెస్ ప్రభుత్వం సజ్జనార్ ను చీఫ్ గా నియమించినప్పటి నుంచి ఈ పరిస్థితి నెలకొంది.పోలీసు అధికారులు ఎవరైనా, ఎంతటి వారైనా అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ చెప్పుచేతల్లో నడుచుకుంటున్నారన్నది కాదనలేని వాస్తవం.



- సీపీ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారంటున్న కేటీఆర్
- కాంగ్రెస్ మద్దతుదారులా వ్యవహరిస్తున్నారని మండిపాటు
- వివాదానికి తావిస్తున్న సజ్జనార్ సోషల్ మీడియా ట్వీట్లు

**ప్రభాత సూర్య తెలంగాణ బ్యూరో :** ప్రభుత్వం తమకు అప్పగించిన పని.. నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే ఆ పని చేసేందుకు నిరాకరించే అవకాశం పోలీసు అధికారులకు ఉన్నా.. వారు దానిని వినియోగించుకోవడంలేదు. ప్రభుత్వ పెద్దల మన్నన కోసమో, మరే ఇతర కారణాల వల్లో గానీ అధికారంలో ఉన్న పార్టీ ఏది చెబితే అది చేయడానికి అలవాటు పడ్డారన్నది బహిరంగ రహస్యం. దీనివల్ల ప్రభుత్వాలు మారినప్పుడు ఆయా పోలీసు అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటుండడం, కొందరు జైలుకు కూడా వెళ్లడం చూస్తూనే ఉన్నాం. అధికారంలో ఏ రాజకీయ పార్టీ ఉన్నా పోలీసులను ఇలా వాడుకోవడం పరిపాటి.

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణలో దడ పుట్టిస్తున్న టైఫాయిడ్

### 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానం

### దేశ వ్యాప్తంగా మొత్తం 1,075 మంది మృతి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**టైఫాయిడ్ మరణాల్లో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉండటం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. దేశంలో టైఫాయిడ్‌తో ప్రాణాలు విడిచే ప్రతీ ఐదుగురిలో

2లో



## రెండోరోజూ ఉభయసభల్లో గందరగోళం

అమెరికాతో ట్రేడ్ డీల్‌పై చర్చకు పట్టు

లోక్‌సభలో విపక్షాల ఆందోళనతో సభ వాయిదా

2లో



## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్

2లో



## ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు

ఆదానీ కేసులో మోడీకి భయం పట్టుకుంది

అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు

## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

- నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది
- తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీకి చెల్లుచీటీ
- ఎక్స్ వేదిగా కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన



## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

- రైతులతో ముఖాముఖి ముచ్చటించిన మంత్రి
- యూరియా యాప్ పై సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు
- తేనెటీగల పెంపకంతో అధికాదాయము పొందుతున్న రైతులు
- ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించిన మంత్రి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** రైతుల అవసరాల మేరకు ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తంలో అంశం నిర్ణయించి, , దానికి తగ్గ రైతు అనుభవాలు, పొలాల నుండి ప్రత్యక్షంగా రైతులు వాటిని చూసేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో

2లో





## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

ఉచితాలను ప్రకటించడానికి కాదు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

## మన సహనమే విజయానికి బాట



విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం

అదే ఇప్పుడు మనలను ముందుకు తీసుకెళ్లింది


అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ

ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య** :ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక

2లో

## భారత్ రష్యా వ్యూహాత్మక భాగస్వామి



చమురు దిగుమతులపై చర్చ జరగలేదు

చమురు కొనుగోలు నిలిపివేస్తారన్నది అవాస్తవం

డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన రష్యా

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** అమెరికాతో భారత వాణిజ్య ఒప్పందం వేళ రష్యా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ స్పందించింది.

## తిరుమల లడ్డూ కల్తీపై కేబినెట్ కీలక నిర్ణయం

అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్

కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని తీర్మానం



**అమరావతి, ప్రభాత సూర్య :**తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ

2లో




## దేశ గోప్యతను అడ్డుకోలేరు

- వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ
- ఇక్కడి చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి
- మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని..

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

**కరీంనగర్, ప్రభాత సూర్య :** గత ప్రభుత్వం పదేళ్లలో పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ వచ్చిన తరవాత పేదలకు ఇందిరమ్మ ఇళ్లతో భరోసా కల్పించందని అన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్లు కట్టిస్తామని అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని ఆరేపల్లిలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందన్నారు. హుస్నాబాద్ పట్టణం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ గెలిస్తేనూ పట్టణ అభివృద్ధి సాధ్యమన్నారు. బిఆర్ఎస్ బిజెపిల వల్ల ఒరిగేదేమీ లేదన్నారు. వారికి ఓటేసినా దండగేనని అన్నారు. ఈయన వెంట సహకార సంఘం మాజీ ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాయికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉన్న తమను కాదని పార్టీ కండువా కప్పుకోకుండా ఉన్న నూతన అభ్యర్థులకు బీఫారాలు ప్రకటించడంపై పలువురు కాంగ్రెస్ నాయకులు రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు తాటిపాముల మమత, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని నాగరాజు తమ పదవులకు, పార్టీకి రాజీనామా చేశారు. పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్ రెండవ వార్డ్ అభ్యర్థిగా ప్రకటించగా అతను పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.

# ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయినట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గినట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు. నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారునాలుగు నెలలుగా నిలిచిపోయిన భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంత అకస్మాత్తుగా సంతకాలు జరగడంపై రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు గుప్పించారు. ఈ డీల్ వివరాలు కేంద్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ట్రంప్ ఒత్తిడితోనే మోదీ ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారని, దేశాన్ని అమ్మకానికి పెట్టారని, తమ ఇమేజ్ ఎక్కడ దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వణుకుతున్నారు. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ నాలుగు నెలలుగా నిలిచిపోయింది. దానిపై సోమవారం రాత్రి నరేంద్ర మోదీ సంతకం చేశారు. ఆయనపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతినవచ్చు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయక పోవడం ఇదే మొదటిసారి. ట్రేడ్ డీల్ విషయంలో రాజీపడ్డారు. దేశాన్ని అమ్మేశారు. ఇంతవరకూ మలచుకుంటూ వస్తున్న తన ఇమేజ్ ఇప్పుడు దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారు' అని రాహుల్ విమర్శించారు. మోదీ భయపడడానికి కారణాలను రాహుల్ వివరిస్తూ.. 'అదానీపై అమెరికాలో కేసు ఉంది. నిజానికి ఇది మోదీపై కేసు. ఎప్‌స్టీన్గ ÷ల్స్‌లో చాలా విషయాలున్నాయి. దానిని అమెరికా ఇప్పటికీ విడుదల చేయలేదు. ఆ ఒత్తిడి కూడా ఉంది. ఒత్తిడికి కారణమవుతున్న రెండు పాయింట్లు ఇవే. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు.

# భారత్ రష్యా వ్యూహాత్మక భాగస్వామి

(మొదటి పేజీ తరువాయి)

రష్యా నుంచి చమురు దిగుమతులు నిలిపివేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారన్న ట్రంప్ మాటల్లో వాస్తవం లేదని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ పరోక్షంగా వెల్లడించారు. ఈ అంశంపై న్యూఢిల్లీ నుంచి తమకు ఎలాంటి సమాచారం రాలేదని, ఇప్పటివరకు దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదని ఆయన స్పష్టం చేశారు. భారత్ తమకు అత్యంత కీలకమైన వ్యూహాత్మక భాగస్వామి అని, రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు బలంగా ఉన్నాయని పెస్కోవ్ పేర్కొన్నారు. పశ్చిమ దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నప్పటికీ, భారత్ ఎప్పుడూ తన దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందని, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరిస్తుందని రష్యా విశ్వాసం వ్యక్తం చేసింది.ఇటీవల మోదీతో జరిపిన ఫోన్ సంభాషణ గురించి ట్రంప్ ప్రస్తావిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలును పూర్తిగా నిలిపివేస్తామని మోదీ తనకు మాటిచ్చారని ట్రంప్ ప్రకటించారు. తాము జరిపిన చర్చలు సఫలమయ్యాయని, ఇది అమెరికా సాధించిన గొప్ప విజయమని ఆయన అభివర్ణించారు. అయితే ట్రంప్ ప్రకటన వెలువడిన కొద్ది గంటల్లోనే రష్యా నుంచి ఈ వివరణ రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత ప్రభుత్వం మాత్రం ట్రంప్ వ్యాఖ్యలపై ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. భారత్ వంటి దేశాలపై అమెరికా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తోందని పెస్కోవ్ ఆరోపించారు. వాషింగ్టన్ నుంచి బెదిరింపులు, ఒత్తిళ్లు వస్తున్నా న్యూఢిల్లీ వాటిని సమర్థంగా ఎదుర్కొంటోందని ప్రశంసించారు. ఇంధన భద్రత విషయంలో భారత్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆ దేశ ప్రజల అవసరాలకు అనుగుణంగానే ఉంటాయని రష్యా బలంగా నమ్ముతోంది. ఇరు దేశాల మధ్య ఇంధన సహకారం కొనసాగుతుందని, ఎలాంటి మార్పులు ఉంటే దౌత్య మార్గాల్లో సమాచారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించడంతో, భారత్ తక్కువ ధరకు రష్యా ముడి చమురును భారీగా దిగుమతి చేసుకుంటోంది. ప్రస్తుతం భారత్ చమురు అవసరాల్లో దాదాపు 40 శాతం రష్యా నుంచే తీరుతున్నాయి. ఈ వాణిజ్యం వల్ల భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగడంతో పాటు, రష్యాకు కూడా ఆదాయం లభిస్తోంది. ఈ నేపథ్యంలో చమురు కొనుగోళ్లు ఆపేయడం అంత సులభం కాదని, ఇది కేవలం ట్రంప్ రాజకీయ విన్యాసాల్లో భాగం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బీఆర్ఎస్ వర్సెస్ సజ్జనార్

(మొదటి పేజీ తరువాయి)

ఆ సందర్భంగా ప్రతిపక్షాల పట్ల కాస్త కఠినంగా వ్యవహరించే పోలీసు అధికారులపై ఆయా పార్టీలు ఆరోపణలు గుప్పించడమూ సాధారణమే. అయితే ప్రస్తుతం బీఆర్ఎస్ మాత్రం ఐపీఎస్ అధికారి, హైదరాబాద్ నగర్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ను కాస్త గట్టిగానే టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది.

**సిట్ చీఫ్ గా నియమాకమైనప్పటి నుంచే..**

టెలిఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకుగాను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి సర్కారు.. దానికి చీఫ్ గా సజ్జనార్ ను నియమించింది. అయితే కేసు దర్యాప్తు ముందుకెళ్లిన కొద్దీ సిట్ పాత్ర మరింత విస్తృతమవుతూ వస్తోంది. ఈ క్రమంలో వరుసగా బీఆర్ఎస్ అగ్రనేతలకు సిట్ నోటీసులు జారీ చేస్తుండడం, విచారణకు పిలవడం జరుగుతోంది. హరీశ్ రావు నుంచి మొదలుపెట్టి వరుసగా కేటీఆర్, సంతోష్ రావును విచారణకు పిలిచిన సిట్.. ఆ తరువాత ఏకంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సైతం విచారించిన విషయం తెలిసిందే. అయితే ఆయా సందర్భాల్లో పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు సజ్జనార్ పై ఆరోపణలు గుప్పించారు. కేటీఆర్ ను విచారణకు పిలిచిన సమయంలో ఆ పార్టీ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. సజ్జనార్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. సజ్జనార్ కు ఫోన్ ట్యాపింగ్ కేసును విచారించే అర్హతే లేదని, ఆయనపై పలు క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయని అన్నారు. గతంలో ఫోన్ ట్యాపింగ్ సజ్జనార్ ఆధ్వర్యంలోనే జరిగిందని చెప్పారు. అంతేకాదు.. సజ్జనార్ ఆధ్వర్యంలో జరిగిన పలు ఎన్ కౌంటర్లనూ ప్రస్తావించారు. అయితే ఈ ఆరోపణల్ని సజ్జనార్ తీవ్రంగా పరిగణించి ప్రవీణ్ కుమార్ కు లీగల్ నోటీసులు జారీ చేయడంతో ఆయన కొంత వెనక్కి తగ్గారు.

**కేసీఆర్ ను సిట్ విచారించడంతో..**

సజ్జనార్ నగర కమిషనర్ అయ్యాక బీఆర్ఎస్ శ్రేణుల పట్ల పోలీసులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తుండగా.. సిట్ విచారణలతో ఆ ఆరోపణలు పరాకాష్టకు చేరాయి. సజ్జనార్ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాడంటూ గులాబీ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ ను ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు పిలుస్తూ నోటీసులు జారీ చేసిన సిట్.. వాటిని నందినగర్ లోని కేసీఆర్ నివాసానికి అంటించడంపై ఆ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఎర్రవల్లి లోని ఫాంహౌస్ లో నివాసం ఉంటున్నారని, నోటీసులను కూడా అక్కడికే వెళ్లి ఇవ్వాలని అన్నారు. విచారణ కూడా అక్కడే జరపాలన్నారు. కానీ, సిట్ అధికారులు అందుకు నిరాకరించడంతో కేసీఆర్ చివరికి నందినగర్ కు రావాల్సి వచ్చింది. ఈ సందర్భంగానే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేసీఆర్ కుమారుడు కేటీఆర్.. సజ్జనార్ పై మండిపడ్డారు. కేసీఆర్ ను సిట్ విచారించిన అనంతరం సోషల్ మీడియాలో సజ్జనార్ పెట్టిన పోస్టు వివాదానికి మరింత ఆజ్యం పోసింది. 'అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్ విచారించడం పూర్తయింది' అంటూ సజ్జనార్ పేర్కొనగా.. దీనిని కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. 'మీరు పోలీసు అధికారి మాత్రమే తప్ప.. జడ్జి కాదు. ఫోన్ ట్యాపింగ్ 'అక్రమంగా' జరిగిందని మీరెలా చెబుతారు' అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.

## సజ్జనార్ సర్వీస్ మరో మూడేళ్లే..

బీఆర్ఎస్ నేతలు తనపై ఎంతగా ఆరోపణలు గుప్పిస్తున్నా సజ్జనార్ లెక్క చేయకపోవడానికి కారణం తన సర్వీసు మరో మూడేళ్లు మాత్రమే ఉండడమేనన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. 2028 ఎన్నికల్లో ఒకవేళ ప్రభుత్వం మారిపోయి.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినా.. తనను అప్రాధాన్య పోస్టులోకి పంపించే అవకాశం ఉండదని, అప్పటికి తాను రిటైరవుతాననే ఉద్దేశంతోనే సజ్జనార్ దూకుడుగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. అయితే సజ్జనార్ సహజ వ్యవహార శైలి తెలిసిన వారు మాత్రం ఆయన తీరే అంత అని చెబుతున్నారు. గతంలో వరంగల్ యాసిడ్ దాడి కేసులో ముగ్గురు యువకుల ఎన్ కౌంటర్, 2021లో దిశ అత్యాచార ఘటనలో యువకుల ఎన్ కౌంటర్ ఘటనలను గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్, సజ్జనార్ మధ్య ఈ వివాదం ఎప్పుడు ముగుస్తుందో చూడాల్సి ఉంది.

# రెండోరోజూ ఉభయసభల్లో గందరగోళం

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** ప్రతిపక్షాల నిరసనల మధ్య మంగళవారం లోక్‌సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది. లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తూ వెల్‌లోకి దూసుకువెళ్లడంతో గందరగోళం నెలకొంది. కొత్తగా ప్రకటించిన భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ చేపట్టాలంటూ కాంగ్రెస్ ఎంపి కె.సి.వేణుగోపాల్ వాయిదా తీర్మానం సమర్పించారు. దీనిపై చర్చించాలని డిమాండ్ చేస్తూ వెల్‌లోకి దూసుకుని వచ్చారు. అయితే స్పీకర్ ఓం బిర్లా పదేపదే వారిని సముదాయించే ప్రయత్నం చేశారు.రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్‌పై చర్చ జరగాల్సి ఉందన్నారు. చర్చల ద్వారానే సమ్యలకు పరిష్కారం దక్కుతుందని అన్నారు. నినాదాలు, ఆందోళన సరికాదని అన్నారు. అయినా విపక్షం వెనక్కి తగ్గకపోవడంతో సభను మధ్యాహ్నం 12గంటలకు వాయిదా వేశారు. ఇక వాయిదా తీర్మనంలో కెసి వేణుగోపాల్ పలు అంశాలు ప్రస్తావించారు. నివేదించిన ఒప్పందంలో గణనీయమైన ఆర్థిక, వ్యవసాయ, వ్యూహాత్మక చిక్కులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం అధికారిక పకటన చేయలేదు అలాగే పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోలేదని అన్నారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో నిబంధనలు, షరతులు దేశ ప్రజలు తెలుసుకునే హక్కు ఉందని, అదేవిధంగా ప్రభుత్వం అన్ని వివరాలను పార్లమెంట్ మరియు దేశ ప్రజల ముందు ఉంచడం అత్యవసరం అని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ అంశం ఆవశ్యకత, ప్రజాప్రాముఖ్యత దృష్ట్యా, ఈ అంశంపై వాయిదా తీర్మానం ద్వారా తక్షణ చర్చకు అర్హత ఉందని పేర్కొన్నారు. భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు , డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లు,వాటి సమర్థవంతమైన యాజమాన్యంపై రైతులకు శాస్త్రీయంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమయానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రాల వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని, మధ్యవర్తుల బెడద తగ్గిందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల అవసరాల మేరకు అంశాలను ముందుగానే నిర్ణయించాలని అధికారులకు సూచించారు.

# మన సహనమే విజయానికి బాట

ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటు న్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు.

# సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్ లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రతి జిల్లాకూ బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందన్నారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# తిరుమల లడ్డూ కల్తీపై కేబినెట్ కీలక నిర్ణయం

కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మూడు గంటలపాటు కొనసాగిన క్యాబినెట్ భేటీలో సిట్ నివేదికపైనా చర్చ జరిగింది. ఆ నివేదికలో పాత్రధారులపైనే చర్యలకు సిట్ సిఫార్సు చేసిందని అభిప్రాయపడింది. సిట్ విచారణ, ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి సమర్పించిన అంశాల్లో తేడాలను మంత్రివర్గం గుర్తించింది. ఈ మూడింటిపై అధ్యయనం చేసి వాస్తవాల సమర్పణకు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విచారణలో ఉన్న వాస్తవాలు ఛార్జ్‌షీట్‌లో ఎందుకు నమోదు చేయలేదనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. సిట్ నివేదికలోని లోపాలను సరిచేసి, అసలు సూత్రధారులను కనుగొనేందుకు కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని కేబినెట్ నిర్ణయించింది. అప్పట్లో పర్చేస్ కమిటీకి సభ్యులు కాని భూమన కరుణాకర్ రెడ్డిని ప్రత్యేక ఆహ్వానితుడిగా పిలిచారని సీఎం చంద్రబాబుకు మంత్రులు వివరించారు. అయితే, ఆనాడు కమిటీ సభ్యులుగా ఉన్న తనను, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని పిలవలేదని మంత్రి పార్థసారథి చెప్పారు. రసాయనాల మిశ్రమం కలిసిన లడ్డూలను అయోధ్యకు కూడా పంపారని కేబినెట్‌లో అధికారులు పేర్కొన్నారు. నెయ్యి టెండర్ నిబంధనలను మార్చడంపైనా మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఫేక్ డాక్యుమెంట్లతో టెండర్ దక్కించుకున్నారని, టెండర్ నిబంధనలను మార్చినప్పటికీ ఈఓగా ఉన్న సింఘాల్ అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంపై పలువురు మంత్రులు ప్రశ్నలు లేవనెత్తారు.

# ఆధ్యాత్మిక తేజోమూర్తి శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి వారిని కలిసిన గోపి రజక

## స్వామి ఆశీస్సులు స్వీకరించిన గోపి రజక



**ఊట్కూర్, ఫిబ్రవరి 03(ప్రభాత సూర్య):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం బిజ్వార్ గ్రామంలోని శ్రీ అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకులు, సర్వజ్ఞానులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి వారిని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఒక ప్రత్యేక సమావేశంలో భాగంగా స్వామి వారిని కలిసిన గోపి రజక, వారి అమూల్యమైన ఆశీస్సులను స్వీకరించారు. ఈ సందర్భంగా గోపి రజక మాట్లాడుతూ.. రజక జాతి అభ్యున్నతి కోసం తాము చేస్తున్న ధర్మపోరాటానికి శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి వంటి మహానుభావుల ఆశీస్సులు లభించడం తమ అదృష్టమని కొనియాడారు. గత 9 ఏళ్లుగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి 41 వేల మంది సభ్యులతో, 7 విభాగాలుగా ఏర్పడి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే లక్ష్యంతో అలుపెరగని పోరాటం చేస్తోందని స్వామి వారికి వివరించారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎంపీలు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్లను కలిసి తమ గోడును వినిపించామని, మూడు మహాసభలను అత్యంత విజయవంతంగా నిర్వహించి చారిత్రాత్మక రికార్డు సృష్టించామని పేర్కొన్నారు. రజకుల జీవన విధానం, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వామి వారికి క్షుణ్ణంగా వివరించిన గోపి రజక, జాతి కోసం పనిచేసే శక్తిని ప్రసాదించాలని స్వామీజీని కోరారు. సమాజ హితం కోసం నిరంతరం తపించే స్వామి వారి దీవెనలు తమకు కొండంత అండగా నిలుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్డుపై ఇబ్బందులు పడుతున్న వృద్ధుడిని అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించిన ఎం. డీ. ఆర్. ఫౌండేషన్





**పటాన్చెరు ఫిబ్రవరి 3 ప్రభాత సూర్య:** మండలంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలోని దుర్గామాత దేవాలయం సమీపంలో గత రెండు నెలలుగా రాములు అనే 66 ఏళ్ల వృద్ధుడు నిరాశ్రయంగా జీవిస్తూ తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నాడు. ఆయనకు ఉన్న ఇద్దరు కుమారులు ఎక్కడున్నారో తెలియని పరిస్థితి. కూతురు కూడా ఆర్థిక ఇబ్బందుల కారణంగా తండ్రిని ఇంట్లో ఉంచుకోలేని స్థితిలో ఉందని తెలిపింది. చుట్టుపక్కల కాలనీవాసులు అందించే ఆహారంతో జీవనం సాగిస్తూ, రోడ్లపైనే మలవిసర్జన చేయాల్సిన పరిస్థితి రావడంతో ఆయన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న వారు వృద్ధుడిని ఏదైనా ఆశ్రమంలో చేర్పించాలని, ఎమ్. డి. ఆర్. ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ కి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన, ఎమ్. డీ. ఆర్. ఫౌండేషన్ అధ్యక్షులు మధు సంఘటనా స్థలానికి చేరుకొని రాములు తో ఆత్మీయంగా మాట్లాడి ఆయన పరిస్థితిని తెలుసుకున్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులు ఆదరణ కోల్పోవడం ఎంతో బాధాకరమని భావించిన, ఎమ్.డి. ఆర్. ఫౌండేషన్ సభ్యులు తక్షణమే చర్యలు తీసుకొని, ఇంద్రేశంలోని మదర్ మేరీ అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకులతో మాట్లాడి రాములు ని ఆశ్రమంలో చేర్పించారు. మనలో మానవత్వం ఉన్నంతవరకు ఇలాంటి నిరాశ్రయులను ఆదుకోవడం మనందరి కర్తవ్యమని, ఎమ్. డి. ఆర్. ఫౌండేషన్ ఎప్పటికప్పుడు అనాథలు, నిరాశ్రయులు మరియు వృద్ధుల సేవలో ముందుంటుందని, సమాజంలో సేవాభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మాద్రి పృథ్వీరాజ్ ఆకాంక్షించారు.

## లూజ్ లైన్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి : ఏ. డి. ఈ రవీందర్ రెడ్డి

**వేములపల్లి ఫిబ్రవరి 03 ప్రభాత సూర్య న్యూస్ :** మండల పరిధిలో ఉన్న గ్రామాలలో విద్యుత్ లూజ్ లైన్ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏ డి ఈ రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మొల్లపట్నం గ్రామంలో లూజ్ లైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరించాలని సూచించారు. అదనపు స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరాన్ని బట్టి విద్యుత్ తీగలను బిగించాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ల పనితీరును పరిశీలించారు. ఆయన వెంట ఏ ఈ నాగరాజు, సర్పంచి జెర్రీ పోతుల మౌనిక సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ పాండు, రాచూరి వెంకన్న, సోమనబోయిన సైదులు, లైన్మెన్ సతీష్ తదితరులున్నారు.



# కుసుమ కుమారికి పీహెచ్.డీ



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, ఆర్గనైజేషనల్ డెవలప్ మెంట్ అండ్ హ్యూమన్ రిసోర్సెస్ (ఓడీ అండ్ హెచ్ఆర్) విభాగం పరిశోధక విద్యార్థిని సీహెచ్.వీ.ఎల్.ఎల్. కుసుమ కుమారి డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'విశాఖ పట్నంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిశ్రమను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఉద్యోగుల పని–జీవిత సమతుల్యత'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఓడీ అండ్ హెచ్ఆర్) విభాగం పూర్వ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. సుమన్ బాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ కుసుమ కుమారి అధ్యయనం, సంస్థాగత పరిస్థితులు, జనాభా అంశాలు, రిమోట్ వర్క్ వంటి అభివృద్ధి చెందుతున్న పని పద్ధతుల ద్వారా ప్రభావితమైన విస్తృతమైన నిర్మాణంగా పని–జీవిత సమతుల్యతను పరిశీలిస్తుందని తెలిపారు. పది కంపెనీలలోని 372 మంది ఐటీ నిపుణుల నుంచి సేకరించిన డేటా ఆధారంగా, ఉద్యోగ సంతృప్తి, ఉత్పాదకతపై పని–జీవిత సమతుల్యత ప్రభావాన్ని నిర్ధారించడానికి బలమైన గణాంక సాధనాలను ఉపయోగించినట్టు వివరించారు. ఈ పరిశోధన ఫలితాలు ఐటీ సంస్థలకు మానసిక శ్రేయస్సు, సుస్థిరమైన పని పద్ధతులు సంస్థాగత సామర్థ్యాన్ని ప్రోత్సహించే ఉద్యోగి–కేంద్రీకృత విధానాలను రూపొందించడంలో సహాయపడతాయని భావిస్తున్నామన్నారు. డాక్టర్ కుసుమ కుమారి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శివన్నగూడ గ్రామంలో నూతన జజ రోడ్ల ప్రారంభం



**మర్రిగూడ ఫిబ్రవరీ 03 ప్రభాతసూర్య:** శివన్నగూడ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఈరోజు ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జంగిలి శాంతమ్మ మల్లయ్య, 9వ వార్డ్ మెంబర్ పూరిపక్క అనంత (కృష్ణ), వార్డ్ మెంబర్లు పూల సతీష్, మేడిపల్లి వెంకటయ్య పాల్గొన్నారు. అలాగే కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందం వ్యక్తం చేశారు. నూతన సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీవాసులకు రాకపోకల సౌకర్యం మెరుగుపడుతుందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఏడవ వార్డు అభివృద్ధే నా లక్ష్యం


### కాంగ్రెస్ 7వ వార్డు అభ్యర్థి కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్.ఫిబ్రవరి 03. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ఏడవ వార్డు అభివృద్ధే తన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నుండి ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఏడో వార్డులో కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి భారీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో కౌన్సిలర్ గా ఏడవ వార్డుని ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. ఏడవ వార్డులో ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే మున్సిపాలిటీలోనే ఏడవవార్డుని అభివృద్ధి వార్డుగా తీర్చిదిద్దుతానని అన్నారు. చేయి గుర్తుపై వార్డు ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. నిత్యం ప్రజలతో మమేకమై 7వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పట్టణాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పాలకురాలిగా కాకుండా సేవకురాలుగా వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తన సహాయ సహకారాలు అందిస్తానాన్ని తెలిపారు. గతంలో ఏడవ వార్డును తాను ఎంతగా అభివృద్ధి చేసింది గుర్తు చేశారు. మరోసారి ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపిస్తే ఏడవ వార్డును అభివృద్ధి పథంలో మొదటి స్థానంలో నిలుపుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఏడవ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఏడవ వార్డు కౌన్సిలర్ గా కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఏడవ వార్డులోని ప్రజలు ఇంటింటి ప్రచారానికి వచ్చిన కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు,మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా.....

### కాంగ్రెస్ పార్టీ ఐదవ వాడు కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మి రాజుయాదవ్



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి 03:** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఐదవ వార్డ్ లో పోటీ చేస్తున్న లక్ష్మి రాజు యాదవ్ ఇంటింటి ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా లక్ష్మి రాజు యాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలోని ఐదవ వార్డ్ గత పాలకుల పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, తనను ఐదవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపిస్తే వార్డును అభివృద్ధిలో ముందంజలో వస్తానని ఆమె తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కనుక పలు అభివృద్ధి పనులకు నిధులు తీసుకువచ్చి వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని లక్ష్మి రాజు యాదవ్ హామీ ఇచ్చారు. నేను అధికారంలో లేకున్నా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కోసం సాంక్షన్ చేయించానని ఆమె తెలిపారు. అలాగే వృద్ధాప్య, వితంతు పెన్షన్లను మంజూరు చేయించానని అన్నారు. వార్డులో మంచినీటి సమస్య పరిష్కరిస్తానని, వీధిలైట్ల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా వైద్య సేవలు చేయిస్తానని ఆమె తెలిపారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలు పరిష్కరిస్తానని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని, రేషన్ కార్డులు లేని వారికి వెంటనే రేషన్ కార్డు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసినీ రెడ్డిల సహకారంతో అభివృద్ధి నిధులు మంజూరు చేయించి 5వ వార్డును నర్సాపూర్ మున్సిపాలిటీ లోనే ప్రథమ స్థానంలో నిలుపుతానని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఐదవ వార్డ్ నుండి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.

# గట్టుప్పల మండలబంజారా సేవా నూతన కమిటీ ఎంపిక

**గట్టుప్పల్ ప్రభాత సూర్య ఫిబ్రవరి.3:** బంజారా సేన నూతన కమిటీ ఏకగ్రీవం ఘట్టుపల్ మండల కేంద్రంలో సోమవారం బంజార సేన రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెగా నందా నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా కమిటీ ఏర్పాటు చేశారు బంజారా సేన గట్టుపల్ మండల అధ్యక్షుడిగా ఆంబోతు ధరమ్ సింగ్ నాయక్ ఉప అధ్యక్షుడిగా బాణావత్ సుధాకర్ నాయక్ ఏకీక్రమంగా ఎన్నుకోవడం జరిగింది ఎన్నికైన వాళ్లు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ బంజారా హక్కు సాధనకై నిరంతరం కృషి చేస్తామని బంజారా సేన సంఘానికి బలోపేతం చేస్తామని బంజారా సమస్యలకు మా దృష్టికి వచ్చిన పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అంతంపేట తండ యువకులు ఆంబోతు రాజేష్ అనిల్ మధు శ్రీకాంత్ పాండు రమేష్ రవి పాల్గొన్నారు





## మిర్యాలగూడలో నేడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లాకలెక్టర్ బి.చంద్రశేఖర్

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మిర్యాలగూడ, ఫిబ్రవరి 3:-** (ప్రభాత సూర్య ): ఈ నెల 4న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు మంగళవారం పరిశీలించారు.హెలిప్యాడ్, ప్రధాన వేదిక, రాష్ట్ర ముఖ్యమంత్రి చేసే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాల స్థలం, బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల కోసం చేసిన ఏర్పాట్లు, తాగునీరు, బ్యారికేడింగ్, తదితర అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా మిర్యాలగూడ మండల పరిధిలోని గూడూరు గ్రామ శివారులో పెద్ద ఎత్తున బహిరంగసభ, ఇతర ఏర్పాట్లను చేయడం జరుగుతున్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పి కె.రాజశేఖర్రాజు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు ఉన్నారు.

## సీఎం సభ ట్రాఫిక్ నియంత్రణ చేస్తున్న సిబ్బందిపై కంటైనర్ ఢీ

**ముగ్గురు పోలీసులకు గాయాలు ఒకరి పరిస్థితి విషమం మిర్యాలగూడ**






**ఫిబ్రవరి 3:-( ప్రభాత సూర్య):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గూడూరు గ్రామ శివారులోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ పక్కనగల ఖాళీ స్థలంలో సభ ఏర్పాటు గురించి, సభకు బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా మంగళవారం ఉదయం 10:55 గంటలకు మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్ పి.సురేష్ కుమార్, ఎండి మజహరుద్దీన్, సురేష్ యూనికాన్ బైక్ పై ఈదులగూడెం చౌరస్తా నుండి గూడూరు గ్రామం వరకు గల హైవేపై ట్రాఫిక్ పాయింట్స్ వద్ద బ్యారికెడ్లను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ వద్ద పెడుతుండగా అదే సమయంలో మిర్యాలగూడ నుండి దామరచర్ల వైపు వెళుతున్న తమిళనాడుకు చెందిన కంటైనర్ లారీ డ్రైవర్ కృష్ణకుమార్ తన కంటైనర్ ను అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపి ట్రాఫిక్ పాయింట్ల వద్ద బ్యారికెడ్లు పెడుతున్న ఫిర్యాది మోటార్ సైకిల్ కు వెనుక నుండి ఢీ కొట్టగా ఫిర్యాది సురేష్, మజహరుద్దీన్ లు రోడ్డు మీద పడిపోయి ఫిర్యాది సురేష్ కు తల వెనుక భాగం ఎడమ కుడి మోకాళ్ళకు రెండు చేతులకు గాయాలు కాగా బైకు వెనక కూర్చున్న మజహరుద్దీన్ కు తలకు బలమైన గాయాలయ్యాయి. అదే సమయంలో అక్కడ విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు వారిని చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. మజహరుద్దీన్ కు సీరియస్ గా ఉన్నందున హైదరాబాదుకు తరలించారు. అనే విషయమై సురేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మిర్యాలగూడ పురపాలక సంఘ ఎన్నికలలో 48 వార్డులకు గాను భారీలో 193 మంది అభ్యర్థులు




**మిర్యాలగూడ , ఫిబ్రవరి 3:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ మునిసిపల్ నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం 3గంటలకు ముగియడంతో 48 వార్డులకు 193 మంది అభ్యర్థులు రంగంలో మిగిలారు. కాంగ్రెస్ పార్టీ నుండి 47మంది, బి ఆర్ ఎస్ నుండి 42 మంది, బిజెపి నుండి 28, ఇండిపెండెంట్లు 52, సిపిఎం నుండి 6, బి ఎస్పీ నుండి 2, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 2 జనసేన పార్టీ నుండి 2, రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీల నుండి ఆరుగురు అభ్యర్థులు రంగంలో మిగిలారు.

# కష్టపడితే మనదే విజయం





**బీఫాంలు అందించిన మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు,**

**టిక్కెట్ రాని నేతలు అధైర్య పడొద్దు..**

**పార్టీ పదవులు నామినేటెడ్ పోస్టులలో వారికి ప్రాధాన్యం.**

**ఐక్యంగా పనిచేస్తే ఐదు మున్సిపాలిటీలు మనవే.**

**పటాన్చెరు ఫిబ్రవరి 3 ప్రభాత సూర్య.** పటాన్ చెరు నియోజకవర్గం ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కష్టపడి ప్రజల్లోకి తీసుకుని వెళ్తే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీలం మధు, పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం ఐదు మున్సిపాలిటీల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ ఫాం లను అశోక్ నగర్ లోని కాట నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల మద్దతు ఉన్న నాయకులనే కౌన్సిలర్ అభ్యర్థులుగా టికెట్లు కేటాయించినట్లు తెలిపారు. టికెట్ల కేటాయింపులు సర్వే ఆధారంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు వివరించారు. టికెట్లు రాని అభ్యర్థులు అధైర్య పడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయే నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవులలో టికెట్ రాని నేతలకు పెద్దపీటవేస్తామని హామీ ఇచ్చారు. ఆ నేతలు నిరుత్సాహపడకుండా ఆయా వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఐక్యంగా కృషి చేయాలని కోరారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తున్న 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పైడి శ్రీధర గుప్త






**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి 3:** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్తా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలోని తొమ్మిదవ వార్డు ఇప్పటివరకు అభివృద్ధికి నోచుకోలేదని ఆయన అన్నారు. అందుకే 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కనుక నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిల సహకారంతో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం, సిసి కెమెరాలు లాంటి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. వార్డులో ఆరు నెలలకు ఒకసారి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచిత వైద్యం అందిస్తానని తెలిపారు. అలాగే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రాణి వారికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయిస్తానని, పెన్షన్లు రాని వారికి పెన్షన్లు వచ్చే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ప్రజాసేవలో కొనసాగుతున్నానని, అందుకే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిపించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.



## చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడి అరెస్టు.....

**చందానగర్ ప్రభాత సూర్య :** వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని పట్టపగలు గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని చందానగర్ పోలీసులు, సైబరాబాద్ ఎస్ఓటీ, సీసీఎస్ బృందాలతో కలిసి అరెస్ట్ చేశామని చందానగర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో శేరిలింగంపల్లి ఏసీపీ సిహెచ్ వై. శ్రీనివాస్ కుమార్ తెలిపారు. చందానగర్ పోలీసులకు రెండు చైన్ స్నాచింగ్లకు సంబంధించి రెండు వేర్వేరు ఫిర్యాదులు అందాయన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం బీహెచ్ఈఎల్ ఓల్డ్ ఎంఐజీ కాలనీ పరిధిలోని రామాలయం టెంపుల్ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తున్న 72 ఏళ్ల వృద్ధ మహిళ మెడలోని బంగారు గొలుసును తెంచుకుని నిందితుడు పరారయ్యాడన్నారు. అదే సమయంలో సమీపంలోనే మరో 73 ఏళ్ల వృద్ధ మహిళను అడ్డగించి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పారిపోయాడు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడు రంగారెడ్డి జిల్లా లింగంపల్లి గోపినగర్కు చెందిన డి. రాజేష్ (32)గా గుర్తించామని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని, చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.శేరిలింగంపల్లి జోన్ డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఐపిసఎస్., ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి పర్యవేక్షణలో శేరిలింగంపల్లి జోన్ అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి నేతృత్వంలో ఈ కేసును ఛేదించారు. అతి తక్కువ సమయంలో కేసును ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు చోరీ సొత్తును రికవరీ చేసిన సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## కాంగ్రెస్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత

**చౌటుప్పల్.ఫిబ్రవరి 03. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 20 వార్డులలో కౌన్సిలర్ గా పోటీలో ఉన్న 20 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు లక్కారం పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బురాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి లు అభ్యర్థులకు బీ -ఫారాలను వారి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ 20 వార్డులలోని కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపి, విజయమే లక్ష్యంగా ప్రచారం సాగించాలని దిశానిర్దేశం చేశారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు పటిష్ఠ భద్రతా

## భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పవార్



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 3:-( ప్రభాత సూర్య) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మిర్యాలగూడ పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, వీఐపీ పార్కింగ్, పబ్లిక్ పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలను స్వయంగా పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా బందోబస్తు నిర్వహణకు ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 10 మంది డీఎస్పీలు, 40 మంది సీఐలు, 130 మంది ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం సుమారు 1,500 మంది పోలీస్ సిబ్బందిని నియమించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెలిప్యాడ్ నుంచి కాన్వాయ్ ద్వారా బహిరంగసభా వేదికకు చేరుకునే వరకు భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తూ రోడ్ ఓపెనింగ్ పార్టీలు, రూఫ్ టాప్ సెంట్రీలు, పెట్రోలింగ్ టీములు, పికెటింగ్, ట్రాఫిక్ డైవర్షన్, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, క్విక్ రెస్పాన్స్ టీములు, పార్కింగ్ బందోబస్తు వంటి ఏర్పాట్లు చేపట్టి, మొత్తం ప్రాంతాన్ని సెక్టార్లుగా విభజించి ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జీలుగా నియమించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. బహిరంగసభకు హాజరయ్యే ప్రజలకు, వీఐపీలకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను. కేటాయించి, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రవేశ మార్గాలు, నిష్క్రమణ మార్గాలను సక్రమంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచనలు చేస్తూ, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని, సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ విధుల్లో ఉన్న సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని, సభ పూర్తయ్యే వరకు నిరంతరం పటిష్ఠ భద్రత కల్పించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు.

# అభివృద్ధి, అవినీతి రహిత పాలన కోసం సిపిఎం అభ్యర్థులను గెలిపించండి.....





### కాలుష్యం, మంచినీళ్లు ,కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం...

### సుత్తి కొడవలి చుక్క గుర్తుకే ఓటేయండి..

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కే.రాజయ్య విజ్ఞప్తి...

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 03 :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట మూడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కమ్మరి గోవర్ధని ని మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కే రాజయ్య మాట్లాడుతూ అభివృద్ధి కోసం , అవినీతి రహిత పాలన కోసం, ప్రజా పోరాటాల కోసం, జిన్నారం మున్సిపల్ పరిధిలో తీవ్రంగా కాలుష్య సమస్య ఉన్నదని, కాలుష్య సమస్య పరిష్కారం కోసం, మంచినీళ్లు , కార్మికుల సమస్యలు, ఇళ్లస్థలాల సమస్యలు పరిష్కరిస్తామని ఆయన అన్నారు. సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సుత్తి కొడవలి చుక్క గుర్తుకు భారీ మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు. సిపిఎం అభ్యర్థులు గెలవడం ద్వారానే స్థానిక సంస్థల్లో ఆదర్శవంతమైన పాలన, అవినీతి లేని పాలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు.అలాగే స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తులు సిపిఎం అభ్యర్థులని ఆయన అన్నారు.సిపిఎం అభ్యర్థులు నిజాయితీగా ప్రజలకు సేవ చేస్తారని, నిత్యం అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. వార్డులలో మున్సిపల్ లో రోడ్లు, మంచినీళ్లు, ఇండ్లు ఇళ్ల స్థలాలు, పింఛన్లు తదితర సమస్యల పరిష్కారం కోసం సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు, సిపిఎం గెలిపించడం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం అభ్యర్థి కమ్మరి గోవర్ధని, నాయకులు రవీందర్, కమ్మరి కృష్ణ, కమ్మరి బ్రహ్మాచారి, గొల్ల కృష్ణ, కుక్కల నవీన్, తుమ్మల బాల నర్సిహుములు, రామేష్ రెడ్డి, కుక్కల నవీన్, ముత్యాలు, శ్రీనివాస్ గౌడ్, జయ రాజు, యాదగిరి,బాదిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## 11వ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థి దండంపల్లి నాగజ్యోతి పరశురాం ఇంటింటి ప్రచారం

**నల్గొండ ప్రభాత సూర్య :** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో భాగంగా 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దండంపల్లి నాగజ్యోతి పరశురాం మంగళవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్ అండ్ బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి రెడ్డి నాయకత్వంలో నల్గొండ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. గెలిచిన మరుక్షణమే నూతన సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి దొంగతనాలను అరికట్టడం, ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మా ఆధ్వర్యంలో అందాయని త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, సేవ మాత్రమే నమ్ముకున్నానని, దళితులకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ, ప్రజాసేవ ప్రధాన ఎజెండా యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పనలో తోడ్పడుతానని నూతన పార్కును వ్యాయామశాల, గ్రంథాలయ ఏర్పాట్లు మొదలగు వాటిని ఏర్పాటు చేపిస్తానని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని చెయ్యి గుర్తుపై ఓటు వేసే అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి శంకర్,కృష్ణ, విజయ్, నరసింహా, చిరంజీవి, అంజయ్య, సైదులు, ఫాతిమా పరమేశ్వరి,రేణుక, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ గుట్టల బేగంపేట్ లో రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఓరుగంటి యాదయ్య దంపతులు శంకరమ్మ, యాదయ్య, ఆధ్వర్యంలో మంగళవారం కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కళ్యాణ కార్యక్రమానికి భక్తులు బస్తీవాసులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు పుచ్చుకున్నారు.






## ప్రజావాణిలో పిర్యాదులు బుట్ట దాఖలు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు..

**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్ సర్కిల్ లో ప్రజావాణిలో మీయాపూర్ మక్త మహబూబ్పేట్ 44 సర్వేనెంబర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా అనేక అక్రమ నిర్మాణాలపై 5 సార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన బిల్డింగులను సీజింగ్ బోర్డులు తొలగించి నిర్మాణాలు చేపడుతుంటే జి హెచ్ ఎం సి అధికారులు వారి దగ్గర మామూళ్లు తీసుకొని వదిలేస్తుండడంతో ఏలాంటి భయం లేకుండా సీజింగ్ బోర్డు తొలగించి యెదేచ్ఛగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ పూర్తి చేసి గృహప్రవేశాలు కూడా జిహెచ్ఎంసి అధికారులే దగ్గర ఉండి చేయించే విధంగా వ్యవహరిస్తున్నారు. మేము ఎన్ని కంప్లైంట్ ఇచ్చిన జిహెచ్ఎంసి అధికారులు వాటన్నింటినీ పక్కనపెట్టి జిహెచ్ఎంసి అధికారులే బిల్డర్లకు కోర్టు నుంచి ఆర్డర్లు తెచ్చుకోమని సలహా ఇస్తూ వారిచ్చే డబ్బులకు దాసోహం అంటూ ప్రజల కోసం కాదు బిల్డర్ల కోసమే పని చేస్తున్నట్టుగా వ్యవహరిస్తున్న జిహెచ్ఎంసి అధికారుల, సిబ్బంది తీరును తీవ్రంగా ఖండిస్తూ తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదును బుట్ట దాఖలు చేయకుండా వారందరి పైన క్రిమినల్ చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అనుమతులు లేని అక్రమ నిర్మాణాలకు మేము ఇచ్చిన కంప్లైంట్ పై కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా వారికి అండగా ఉండి జిహెచ్ఎంసి అధికారులే సలహాలు ఇవ్వడాన్ని మేము ఇచ్చిన నోటీసులు వారికి చూపెట్టి డబ్బులు వసూలు చేసుకుంటున్నా అధికారులపై విజిలెన్స్ డిపార్ట్మెంట్ అండ్ యాంటీ కరప్షన్ బ్యూరో అధికారులు వీరిపైన ఫోకస్ పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఈ విషయంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ సిపి , మియాపూర్ సర్కిల్ 48, ఏసీపి కి ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే స్పందించి సీజింగ్ చేసిన బిల్డింగ్లను కన్స్ట్రక్షన్ చేస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఏ అనుమతులు లేకుండా కట్టే మిగతా బిల్డింగ్లను కూడా ఎక్కడికక్కడ సీజ్ చేయవలసిందిగా కోరుతూ ప్రజలకు జిహెచ్ఎంసి అధికారులపై నమ్మకం కుదిరే విధంగా చూడాలని మనవి చేస్తున్నాను. దయచేసి పేద, మధ్య తరగతి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను 44 సర్వే నెంబర్లో ఎలాంటి అనుమతులు లేకుండా కట్టే బిల్డింగులలో ఎవరు కొనకూడదని కొన్నవారు ఇబ్బందులు పడతారని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తౌటిరెడ్డి సంతోష్ రెడ్డి తెలిపారు.

## ముగింపు వేడుకలో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి....







**ఆలేరు ఫిబ్రవరి 3 ప్రభాత సూర్య.** ఆలేరు నియోజక వర్గంలోని కైలాస పురం కాచారం గ్రామం లో శ్రీ రేణుక వాసవి బసవలింగేశ్వర దేవాలయం 29వ వార్షికోత్సవం మరియు అన్నపూర్ణ అన్న సత్రం 30వ వార్షిక మహోత్సవ ఫలహార పండుగ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొనీ పూజా కార్యక్రమాలు నిర్వహించిన తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ బండ్రు శోభారాణి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి గత మూడు దశాబ్దాలుగా దేవాలయ నిత్య పూజాకాంకర్యాలు నిర్వహిస్తూ సరైన మార్గం లేని ఈ దేవాలయానికి ఎంతో మంది భక్తులను ఆహ్వానిస్తూ అమ్మవారి ఆశీర్వాదాన్ని అందజేస్తున్న వారి సతీమణి విజయలక్ష్మినీ కూడా అభినందిస్తూ ఎంతో మహిమాన్వితమైన ఈ దేవాలయాన్ని నేను పలుమార్లు సందర్శించి ప్రతి మంగళవారం జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఈ దేవాలయానికి వచ్చి కమ్మవారి పూజలో పాల్గొంటే కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిందని భక్తుల నమ్మకం అని తెలిపారు . కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నీలం పద్మ , ×ఐ=జ× సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు సామా ప్రశాంతి, ఆలేరు మున్సిపాలిటీ ఏడవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి బీజన బాలమణి భాస్కర్ , మాజీ ఎంపీపీ దడిగె ఇస్తారి , యాదగిరిగుట్ట స్థానిక నాయకులు సిద్దంకి బాల్రెడ్డి , ధర్మారెడ్డి గూడెం సర్పంచి కొల్లూరు రాజయ్య, నాచారం లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం వాసవి కన్యక కన్యకా పరమేశ్వరి నిత్యానదాన సత్రం అధ్యక్షులు కొమురవెల్లి శంకరయ్య గుప్తా , గజ్వేల్ ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్ సముద్రాల హరినాథ్ గుప్తా, ఆలేరు ఆర్యవైశ్య సంఘం నాయకులు బెజ్జాల విశ్వనాథం గుప్తా, మార్కండేయ భక్త బృందం సభ్యుడు పాండు మరియు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.




## గెలిపించండి.. 7వ వార్డును అభివృద్ధి చేస్తా..

## బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి సముద్రాల కల్పన...

**ఆలేరు ఫిబ్రవరి 3 ప్రభాత సూర్య.:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డులో బిజెపి అభ్యర్థి సముద్రాల కల్పన మంగళవారం రోజున కార్యకర్తలతో ఇంటింటికి జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రచార భాగంగా కల్పన మాట్లాడుతూ తనను 7 వ వార్డు నుండి గెలిపిస్తే అన్ని సమస్యలను పరిష్కరిస్తూ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్లు, వీధిలైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. మోదీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి తన సొంత డబ్బులతో వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేస్తానని తెలిపారు. వార్డులో మంచినీటి సమస్య లేకుండా చేస్తానని అన్నారు.. మున్సిపాలిటీ ఎన్నికల్లో 7 వ వార్డ్ నుంచి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీదర్, సముద్రాల బిక్షపతి, సముద్రాల లక్ష్మి నారాయణ, సముద్రాల శ్రీను, సముద్రాల వెంకటేష్ బిజెపి నాయకులు తునికి దశరథ, పాశికంటి సోమయ్య, స్వామి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం పథకాలే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తాయి...

## ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య...






**ఆలేరు, ఫిబ్రవరి 3, ప్రభాత సూర్య:** ప్రజా పాలనలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య అన్నారు. ఇందిరా కాంగ్రెస్ భవనంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు బీఫాంలో మొదటి వార్డు చింతలపాణి సునీత శ్రీనివాస్ రెడ్డి, రెండు వ వార్డు వానరసి మరియమ్మ, మూడువ సందిల సురేష్ గౌడ్, నాలుగు వ వార్డు గుత్తా శమంతా రెడ్డి, ఐదవ వార్డు చింతకింది మురళి, అరువ వ వార్డు అంగిడి ఆంజనేయులు, ఏడు వ వార్డు బీజాని బాలమణి భాస్కర్, ఏనమిది వ వార్డు పాము అనిత, తొమిది వ వార్డు పాస్తం ఆంజనేయులు, పదవ వ వార్డు మల్లెల సరిత శ్రీకాంత్,పదకొండు వ వార్డు జూకంటి సంపత్, 12 వ వార్డు జెట్టా నీరజ సిద్ధులు కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆలేరు మున్సిపాలిటీని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని నిర్వీర్యం చేశారని, ప్రజా పాలనలో ఆర్ఓబి నిర్మాణ పనులు ముగింపు స్థాయికి చేరాయని, ఆలేరు మున్సిపాలిటీలో పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 180 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ను అందజేశామని, 5000 రేషన్ కార్డులు అందజేశామని, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పద్మశాలి నేతన్నలకు రుణమాఫీ చేసామని తెలిపారు. మున్సిపాలిటీ ఓటర్లు చేయి గుర్తుకు ఓటు వేసి 12 కు 12 మున్సిపాలిటీ గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు, ఆలేరు మున్సిపాలిటీనీ సుందరీకరణ పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభరాణి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షుడు కొండరాజు వేంకటేశ్వర రాజు, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ , మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు, కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి ,ఎండీ సలీం, వట్టిపల్లి శ్రీనివాస్, ఎండి జైనద్దీన్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్ వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

## రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 03:** ఇందిరమ్మ గృహ లబ్ధిదారులందరూ నిర్దేశిత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శ,హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ మంగళవారం జిల్లాలోని సదాశివపేట, కోహీర్ , జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోనీ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను కలిసి ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపులు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ దశలను బట్టి వెంటదివెంట బిల్లులు చెల్లిస్తున్నామని, ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిపై హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల క్షేత్రస్థాయి పరిస్థితిని మండలాల వారీగా హౌసింగ్ ఎం.డీకి వివరించారు. జిల్లాకు 12,479 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 8081 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, అందులో 6549 ఇండ్లు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

లబ్ధిదారులకు నిర్మాణ దశల వారీగా బిల్లులు వెంటవెంటనే మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం అందిస్తూ నిర్మాణ పనులు చేపట్టేలా ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 1930 మంది లబ్ధిదారులకు రూ.21 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఇల్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకుని అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరగాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులకు ఎలాంటి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు.జిల్లాలో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి సంతృప్తికరంగా ఉందని, అయితే కొన్ని మండలాల్లో నిర్మాణాలు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రౌండ్ కాని ఇళ్లను వెంటనే గ్రౌండ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 4,000 ఇండ్లు రూఫ్ లెవెల్లో ఉన్నాయని, వాటిని మార్చి 31లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు ఏఈలు, ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయాలన్నారు. మోడల్ హౌస్లు పూర్తికాని ప్రాంతాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో హౌసింగ్ ఏఈలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇళ్లను సూపర్ చెక్ చేయాలని, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాల్లో సరైన సలహాలు, సూచనలు ఇస్తూ మోటివేట్ చేయాలని సూచించారు. న్యూ టెక్నాలజీ ద్వారా తక్కువ ఖర్చుతో నిర్మించిన ఇళ్లను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సర్పంచులు, లబ్ధిదారులకు చూపించి అపోహలను తొలగించాలని తెలిపారు.అదేవిధంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కాలనీలకు సంబంధించిన అన్ని ఎంబిలు రికార్డు చేసి, లబ్ధిదారులకు స్వాధీనం చేయని ఇండ్లన్నింటిని హౌసింగ్ శాఖకు స్వాధీనం చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ ఏజెన్సీలకు ఆదేశించారు. రెండు నెలల్లోగా ఫైనల్ స్టేజీలో ఉన్న అన్ని ఇండ్లు పూర్తిచేసి, లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ జిల్లా పీడీ చలపతిరావు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ డీఈలు, ఈఈలు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ప్రచారం చేస్తున్న మూడో వార్డు బిజెపి అభ్యర్థి చిలుకూరి శాంతి రెడ్డి.....

ఆలేరు ఫిబ్రవరి 3 ప్రభాత సూర్య: ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ 3వ వార్డ్ అభ్యర్థి చిలుగురి శాంతి రెడ్డి గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.భారీ మెజారిటీతో గెలిపించాలని సుభాష్ నగర్, ఆదర్శ్ నగర్ మరియు మెయిన్ రోడ్ కాలనీ వాసులను కోరారు. నన్ను గెలిపిస్తే ఈ వార్డును అభివృద్ధి దిశలోకి తీసుకెళ్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో అయిలి సందీప్ గౌడ్, చిలుగురి నర్సిరెడ్డి, కళ్లెం రాజు గౌడ్, బైరి మహేందర్, కటకం వెంకటేష్, సురేష్ లింగం, వికాస్ తదితరులు పాల్గొన్నారు






## ఐదుగురు అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ....

## పోటీలో 40 మంది అభ్యర్థులు..

**ఆలేరు ఫిబ్రవరి 3 ప్రభాత సూర్య:** రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం రోజున ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో ఐదుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఎన్నికల అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 2వ వార్డు మోతే వెంకటమ్మ , పర్రె లక్ష్మి, 3వ వార్డు సీపీఎం పార్టీ అభ్యర్థి మోరిగాడి రమేష్ ,6వ వార్డు రాయపురం భాస్కర్,9వ వార్డు సుక్క చంద్రయ్య, కొనపురం నాగరాజు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరిం చుకున్నారు.ఈ ఉపసంహరణల అనంతరం, మొత్తం 40 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ ఎన్నికల స్పెషల్ అధికారి ఆర్డిఓ కృష్ణా రెడ్డి, సహాయ జిల్లా ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు వి. ఆంజనేయులు, ఎం. సత్యాంజనేయ ప్రసాద్, పి. అనురాధ, హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు వెంకటేష్, ఎం. తిరుపతి రెడ్డి, కే. ఉమా శంకర్, ఎస్. సత్తిరెడ్డి, సిహెచ్. ఉదయ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ బి. జగన్మోహన్తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యావంతురాన్నీ ... నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను..



## ఒకటో వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ కోమల్ల మౌనిక హరీష్...

**ఆలేరు ఫిబ్రవరి 3 ప్రభాత సూర్య.:** ఆలేరు మున్సిపాలిటీ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని మొదటి వార్డుకు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా కోమల్ల మౌనిక హరీష్ ఎన్నికల బరిలో నిలిచారు. విద్యావంతురాలైన తనకు ఆశీర్వాదం చేసి గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, సీసీ కెమెరాలు ,డ్రైనేజీ, సిసి రోడ్లు, పారిశుద్ధ్యం వంటి సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజల మధ్యలో ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు కటకం మల్లేష్, పట్టణ సెక్రటరీ జెనరల్ సారాబ్ సంతోష్, గ్యాదపాక నాగరాజు, యూత్ అధ్యక్షులు వంశీ, మహిళా అధ్యక్షులు మొరిగాడి సుజాత, నీలపల్లి కవిత, బోట్ల పద్మ, తదితరులు పాల్గొన్నారు



## ఆలేరు లో బిఆర్ఎస్ పార్టీకి షాక్.....

### కాంగ్రెస్ పార్టీ భారీగా చేరికలు..

**ఆలేరు ఫిబ్రవరి 3 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీలోని పదో వార్డులో ఇటీవల కాంగ్రెస్ పార్టీ 60 మంది నాయకులను మభ్యపెట్టి బి ఆర్ ఎస్ పార్టీలోకి తీసుకెళ్తే మంగళవారం రోజున మా పార్టీ మాకే కావాలని తిరిగి వచ్చిన 60 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కట్టే గుమ్ముల సాగర్ రెడ్డి వారికి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మల్లెల శ్రీకాంత్, కొన్నె మల్లేష్, వెంకటేష్, నవీన్, సుబ్బారావు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు...



**ఆలేరు ఫిబ్రవరి 3 ప్రభాత సూర్య :** మున్సిపాలిటీలోని రెడ్డిగూడెం కి చెందిన వివిధ పార్టీల నాయకులు కిష్టపాటి పున్నారెడ్డి, ఎర్రం శ్రీకాంత్ రెడ్డి, కిష్టపాటి నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తో పాటు సుమారు 50 మంది నాయకులకు బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్, గ్రాజూ చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి, 12 వార్డ్ అభ్యర్థి ముర్తల సునీత రమణారెడ్డి, రోష్ట్ర పాశికంటి శ్రీనివాస్, మాదాని ఫిలిప్స్, కొలుపుల హరినాథ్, ఆడెపు బాలస్వామి, కర్రే అశోక్, ఎలుగల హరికృష్ణ, యాట విజయలక్ష్మి, జ్యోతి, బేతి రాములు, ఎన్నికల ఇంచార్జ్ శ్రీనివాసులు, నిర్మల, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చారంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు.

# ఇకనైనా మేల్కొవాలి...

**ఉద్యమకారులను ఆదుకోవాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో వినతి**

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా విడిచిపెట్టి స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేసిన తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం మంగళవారం సమర్పించారు. ముందుగా ఇచ్చిన సమాచారం మేరకే సుమారు వంద మంది తెలంగాణ ఉద్యమకారులు చేతిలో ప్ల కార్డులు పట్టుకుని నెత్తిన గాంధీ టోపీలు పెట్టుకుని జై తెలంగాణ నినాదాలతో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి క్రాస్ రోడ్డుకు చేరుకున్నారు. ఉద్యమకారులను నివారించేందుకు పోలీసులు చూసినప్పటి తాము ముందుగా సమాచారం ఇచ్చాకే మంత్రిని కలిసేందుకు వచ్చామని ఉద్యమకారులు బదులు చెప్పారు. అక్కడికి చేరుకున్న మంత్రి పొంగులేటిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. తప్పక ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య మాట్లాడుతూ తొలి మలి దశ ఉద్యమంలో ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని



సాధించుకుంటే పదేళ్లపాటు అధికారంలో ఉన్న ఉద్యమ పార్టీ ఉద్యమకారుల ఆశయాలను తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసిఆర్ ఉద్యమకారులను కూరలో కరివేపాకు లాగా తీసిపడేసాడని ఆరోపించారు. కేసిఆర్ చెప్పుడు మాటలు విని ఉద్యమకారులను దూరం పెట్టాడని, అదే బాటలో కాంగ్రెస్ పార్టీ కూడా నడవవద్దని మంత్రి పొంగులేటికి బత్తుల విన్నవించారు. రెండేళ్ల క్రితం ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మాటను నిలబెట్టుకోవాలని సోమయ్య కోరారు. గత ఎన్నికల్లో ఉద్యమకారులు ముకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. దీనికి మంత్రి పొంగులేటి స్పందించి అతి త్వరలోనే ఉద్యమకారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిపించి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఉద్యమకారులు పనిచేయాలని మంత్రి పొంగులేటి కోరారు. అందుకు ప్రతిగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఉద్యమకారులు నిరుద్యోగులు మేధావులు అమరవీరుల కుటుంబాలు ముకుమ్మడిగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని బత్తుల సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ కుక్క సత్యం తునికిపాటి చారి అంగిడి బిక్షం భువనగిరి నరసింహారావు రామాంజనేయులు వడిత్యా రాజేష్ నాయక్ బొలికొండ పాపయ్య జంపాని అంజయ్య కుర్రి ముత్తయ్య కాలింగ్ గురవయ్య వడ్డేబోయిన వెంకటేశ్వర్లు ఉల్లోజు వెంకన్న మీగడ రామారావు ఉల్లంగి పద్మ గుమ్మ సీతమ్మ కలకోట అరుణ మేర నాగయ్య కెక్కర్ల శ్రీనివాస్ రావు కాకర్లమూడి సునీత గార్ల శేకర్ గోవిందు మడికంటి నాగభూషణం తెగుళ్ల ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష లో సమయంలో ఒత్తిడికి లోను కావద్దు


**ఇష్టంగా చదవండి..అర్థంచేసకుని రాయండి**

**చదువు పేదరికాన్ని జయించే శక్తి ఇస్తుంది**

**విద్యార్థులకు వసతులు కల్పనలో నిర్లక్ష్యం వద్దు**

**బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్**

నల్లగొండ,ఫిబ్రవరి3(ఆర్ఎన్ఎ): పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఇష్టంగా చదవాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ శ్రీధర్ అన్నారు. బీసీ గురుకుల, హాస్టల్ విద్యార్థులకు 8వ తరగతి నుంచే ఇంగ్లీష్ లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. మంగళవారం నల్లగొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ స్కూల్స్, గురుకుల విద్యాసంస్థల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల్లో వెనుకబడటానికి ప్రధాన కారణం ఇంగ్లీష్ భాషపై సరైన అవగాహన లేకపోవడమేనని పేర్కొన్నారు. విద్యార్థుల్లో చిన్న తరగతుల నుంచే రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ స్కిల్స్‌ను పెంపొందించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. 8 వ తరగతి నుంచే ఇంగ్లీష్‌పై పట్టు సాధిస్తే టెన్త్, ఇంటర్ దశలో పరీక్షల భయం తగ్గి మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు. సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే గురుకుల విద్యా విధానం మెరుగైనదని ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టం చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన వాతావరణం, నాణ్యమైన బోధన, వ్యక్తిగత శ్రద్ధ



లభిస్తోందని అన్నారు. గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థుల అకడమిక్ ప్రగతితో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం జరుగుతోందని, ఈ విధానాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. మహాత్మా జ్యోతిరావు పూలే సెక్రెటరీ బడుగు సైదులు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంగ్లీషు, మ్యాథ్స్ శిక్షణ, ప్రత్యేక తరగతులు నిర్వహించి భవిష్యత్తులో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో విజయం సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఆహార పదార్థాలు కల్తీ జరగకుండా సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు . పేరెంట్స్ మీటింగ్ తప్పక పెట్టాలని , సొంత బిల్డింగ్ ఉన్న హాస్టల్లో మౌలిక సదుపాయాలు కావలసిన రిపేరు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఏ సంజీవ, ఉమ్మడి జిల్లాల ఆర్ సి వో స్వప్న , సంబంధిత శాఖాధికారులు, హాస్టల్ ఆఫీసర్లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# తెలంగాణలో దడ పుట్టిస్తున్న టైఫాయిడ్

(మొదటి పేజీ తరువాయి)

ఒకరు తెలంగాణకు చెందిన వారు అని ఆ నివేదిక వెల్లడించింది. 2023లో దేశంలో మొత్తం 1,075 మంది టైఫాయిడ్ కారణంగా చనిపోగా.. అందులో 202 మరణాలు ఒక్క తెలంగాణలోనే నమోదయ్యాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా టైఫాయిడ్‌కు సంబంధించిన గణాంకాలు.. తెలంగాణను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దేశంలో నమోదు అవుతున్న ప్రతీ 5 మరణాల్లో ఒకటి తెలంగాణ నుంచే ఉందని తాజాగా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన రిపోర్ట్ వెల్లడించడం తీవ్ర కలకలం రేపుతోంది. 2023లో టైఫాయిడ్ బారినపడి 202 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా దేశంలోని అన్ని టైఫాయిడ్ మరణాల్లో 19 శాతం తెలంగాణ నుంచి ఉన్నట్లు ఆ రిపోర్ట్ చెబుతోంది. టైఫాయిడ్ వ్యాప్తికి ప్రధాన కారణాలు.. కలుషితమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్య సమస్యలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే టైఫాయిడ్ బారిన పడ్డ వారికి.. చికిత్సలో ఆలస్యం చేయడం వల్ల పేగులు దెబ్బతినడం వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తుతున్నాయని ఆ నివేదిక హెచ్చరించింది. 2023కు సంబంధించి రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన మెడికల్ సర్టిఫికేషన్ ఆఫ్ కాజ్ ఆఫ్ డెత్ రిపోర్ట్ ప్రకారం.. మన దేశంలో టైఫాయిడ్, పారాటైఫాయిడ్ కారణంగా మొత్తం 1,075 మరణాలు నమోదైనట్లు తెలుస్తోంది. ఇక భారతదేశంలోనే రెండో అత్యధికంగా 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. ఇక 377 మరణాలతో మొదటి స్థానంలో ఉత్తర్‌ప్రదేశ్ ఉంది. అయితే దేశంలోని జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.5 శాతం మాత్రమే కాగా.. టైఫాయిడ్ సంబంధిత మరణాల్లో మాత్రం 19 శాతం వాటాను కలిగి ఉండటం.. రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలుపుతోంది. మూడో స్థానంలో 118 మరణాలతో పంజాబ్.. 36 మరణాలతో ఢిల్లీ నాలుగో స్థానాల్లో నిలిచాయి. సాల్మోనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా కారణంగా టైఫాయిడ్ సోకుతుంది. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ సాల్మోనెల్లా టైఫీ బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుంది. అపరిశుభ్రమైన నీరు.. పైపులైన్లు వేసేటపుడు, మరమ్మతుల సమయంలో అందులో మురుగునీరు కలిస్తే.. వాటిని తాగడం వల్ల ఈ టైఫాయిడ్ విస్తృతంగా వ్యాప్తి చెందుతోంది. పరిశుభ్రత లేకుండా తయారు చేసే స్ట్రీట్ ఫుడ్, దాని తయారీలో ఉపయోగించే కలుషితమైన నీటిని వాడటం వల్ల.. ఎక్కువగా ఈ టైఫాయిడ్ బారిన పడుతున్నారు. నగరాల్లో నాలాలు, రోడ్లపై మురుగునీరు పొర్లడం, మురికివాడల్లో వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ఈ సాల్మోనెల్లా టైఫీ బ్యాక్టీరియా అతి వేగంగా వ్యాప్తి చెందుతుంది. అయితే టైఫాయిడ్ సోకిన చాలామంది.. దాన్ని ఒక సాధారణ జ్వరం అని భావించి నిర్లక్ష్యం చేస్తారు. మరికొందరు సొంతంగా మెడిసిన్ వేసుకుని తగ్గించుకుందామనే ప్రయత్నం చేస్తారు.

# దేశ గోప్యతను అడ్డుకోలేరు

(మొదటి పేజీ తరువాయి)


ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు. 2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది.



# మీనా కూతురు నైనిక ఫొటో వైరల్

సీనియర్ నటి మీనా తన వ్యక్తిగత జీవితం విషయంలో, ముఖ్యంగా తన కూతురు నైనిక ప్రైవసీ విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటారో అభిమానులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలనటిగా 'తేరి' (తెలుగులో పోలీసోడు) సినిమాతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న నైనిక, ఆ తర్వాత వెండితెరపై చాలా అరుదుగా మాత్రమే కనిపించింది. తన కూతురు సాధారణ జీవితం గడపాలని, చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని మీనా తీసుకున్న నిర్ణయమే దీనికి కారణం. ఇంతటి జాగ్రత్తలు తీసుకుంటున్న సమయంలో, తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక ఫొటో మీనా అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. క్రిస్మస్ సందర్భంగా మీనా పక్కన నైనిక నిలబడి ఉన్నట్లు కనిపిస్తున్న ఆ ఫొటో నెట్టింట విస్తృతంగా షేర్ అవుతోంది. దీంతో "ఇన్ని రోజులు బయటకు రానివ్వని నైనిక ఫొటో ఇప్పుడు ఎలా లీక్ అయ్యింది?" అనే సందేహాలు మొదలయ్యాయి. నిశితంగా పరిశీలిస్తే, ప్రస్తుతం వైరల్ అవుతున్న ఫొటో ఒరిజినల్ కాదని, అది పూర్తిగా ఎడిట్ చేసిన ఫేక్ పిక్ అని స్పష్టమవుతోంది. మీనా విడిగా దిగిన ఒక తాజా ఫొటోను, నైనికకు సంబంధించిన పాత ఫొటోతో కలిపి ఎవరో కావాలని ఎడిట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరి హెయిర్ స్టైల్, లైటింగ్, ఫొటో క్వాలిటీ తేడాగా ఉండటం వల్ల ఇది ఫేక్ అన్న విషయం ఇట్టే అర్థమవుతోంది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఆ ఫొటోను షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నైనికదని చెప్పుకుంటున్నా, అది నిజమైన అకౌంటా? ఫేక్ అకౌంటా? అన్న దానిపై కూడా స్పష్టత లేదు. మీనా స్వయంగా బాలనటిగా కెరీర్ ప్రారంభించిన వ్యక్తి. షూటింగ్‌లు, సినిమా వాతావరణం కారణంగా తన బాల్యాన్ని, చదువును పూర్తిగా ఆస్వాదించలేకపోయానని ఆమె పలుమార్లు చెప్పుకొచ్చారు. అదే పరిస్థితి తన కూతురికి రాకూడదనే గట్టి నిర్ణయంతోనే నైనికను మీడియా, సోషల్ మీడియాకు దూరంగా ఉంచుతున్నారు. నైనిక పుట్టినరోజులకైనా, ప్రత్యేక సందర్భాల్లోనైనా మీనా షేర్ చేసే ఫొటోలు అన్నీ పాతవే తప్ప, తాజా ఫొటోలు ఎప్పుడూ బయటపెట్టలేదు. ఇటీవల ఒక పెళ్లి వేడుకలో తీసిన గ్రూప్ ఫొటోలో మాత్రమే నైనిక కనిపించింది కానీ, సోలో ఫొటోలు మాత్రం ఎక్కడా విడుదల కాలేదు.

# కాలంతో ప్రయాణం



ఈ ఏడాది తెలుగులో 'ఓజీ' చిత్రంతో భారీ విజయాన్ని దక్కించుకుంది కన్నడ భామ ప్రియాంక మోహన్. ప్రస్తుతం ఆమె దక్షిణాదిన భారీ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉంది. తాజాగా ఈ సొగసరి కన్నడ చిత్రం '666: ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'లో భాగమైంది. ధనంజయ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి హేమంత్ ఎం రావు దర్శకుడు. శివరాజ్‌కుమార్ కీలక పాత్రధారి. శనివారం ఈ సినిమా నుంచి ప్రియాంక మోహన్ ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. ఇందులో ఆమె వింటేజ్ లుక్‌లో కనిపిస్తున్నది. టైమ్‌ట్రావెల్ కథాంశమిదని, ప్రేక్షకుల్ని సరికొత్త ఫాంటసీ ప్రపంచంలోకి తీసుకెళ్తుందని, ప్రియాంక మోహన్ పాత్ర భిన్న కోణాల్లో సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే మూడు షెడ్యూల్స్ పూర్తయ్యాయని, తెలుగు, కన్నడ భాషల్లో భారీ స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత వైశాక్ జె గౌడ తెలిపారు. ఈ చిత్రానికి చరణ్‌రాజ్ స్వరకర్త.



## అప్పటి ప్రేమలే గొప్పవి..

90ల నాటి ప్రేమలే ఎంతో గొప్పవనీ, వాటినే తాను బలంగా నమ్ముతానని అంటున్నది బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే. నేటితరం ఫాలో అవుతున్న డేటింగ్ ట్రెండ్స్, ఆధునిక హుక్‌అప్ సంస్కృతికి తాను పూర్తిగా వ్యతిరేకమని చెబుతున్నది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వ్యక్తిగత జీవితం, ఫ్యామిలీ వ్యాల్యూస్ గురించి తన అభిప్రాయాలను పంచుకున్నది. తాను కుటుంబానికి, ఫ్యామిలీ ఎమోషన్స్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని వెల్లడించింది. "నేను నా కుటుంబాన్ని ఎంతో ప్రేమిస్తున్నా. నా భాగస్వామి కూడా అలాగే ఉండాలని ఆశిస్తున్నా. అంతేకాదు.. అతని కుటుంబం కూడా నా కుటుంబంలాగే మారాలని కోరుకుంటున్నా!" అంటూ.. ఫ్యామిలీ ఎమోషన్స్ గురించి చెప్పుకొచ్చింది. పాతకాలం నాటి సాంప్రదాయ ప్రేమకథలంటే తనకు ఎంతో నమ్మకమనీ.. అదే తాజా సినిమాలో తాను పోషించిన రూమీ పాత్రకు తనను మరింత దగ్గర చేసిందనీ అంటున్నది. అనన్య మాటలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా పలువురు నెటిజన్లు.. అనన్య పాండేపై వచ్చిన డేటింగ్ రూమర్స్‌ను గుర్తుచేస్తున్నారు. ఇషాన్ ఖత్తర్, కార్తిక్ ఆర్యన్, ఆదిత్యరాయ్ కపూర్ వంటి స్టార్లతో డేటింగ్ ముచ్చట్ల గురించీ చెప్పాలని కామెంట్లు పెడుతున్నారు. బాలీవుడ్ సీనియర్ నటుడు చుంకీ పాండే కూతురైన అనన్య.. హిందీ పరిశ్రమలో అత్యంత పాపులర్ హీరోయిన్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్నది.

## అఖిల్ 'లెనిన్'పై కీలక అప్‌డేట్.. న్యూ ఇయర్ కానుకగా ఫస్ట్ సింగిల్?



అక్కినేని యంగ్ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'లెనిన్' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'వినరో భాగ్యం విష్ణుకథ' ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్లపై నాగవంశీ, అక్కినేని నాగార్జున సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌తోనే అఖిల్ ఈ సినిమాలో విభిన్నమైన మాస్ పాత్రలో కనిపించబో తున్నాడని క్లారిటీ ఇచ్చారు మేకర్స్. అయితే ఆ తర్వాత సినిమా నుంచి ఎలాంటి అప్డేట్స్ రాకపోవడంతో షూటింగ్ స్టేటస్, రిలీజ్ టైమ్‌లైన్‌పై అభిమానుల్లో సందేహాలు నెలకొన్నాయి. సోషల్ మీడియాలోనూ ఏదొక అప్‌డేట్ ఇవ్వాలని అక్కినేని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో తాజాగా నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో కీలక అప్‌డేట్ ఇచ్చారు. అడగకుండానే మాట్లాడిన ఆయన, మరికొద్ది రోజుల్లోనే 'లెనిన్' ఫస్ట్ సింగిల్ విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం అని తెలిపారు. అంతేకాదు, సినిమా అవుట్‌పుట్ చాలా బాగా వస్తోందని, వచ్చే ఏడాది మార్చిలో మూవీని విడుదల చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు.నాగవంశీ వ్యాఖ్యలతో అక్కినేని అభిమానుల్లో జోష్ పెరిగిపోయింది.నిర్మాత మాటల్ని బట్టి చూస్తే అఖిల్ కెరీర్‌లో ఇదే ఫస్ట్ బ్లాక్‌బస్టర్ అవుతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. న్యూ ఇయర్ కానుకగా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేస్తారని అంచనాలు వినిపిస్తున్నాయి. మరి ఈ రెండు మూడు రోజుల్లో 'లెనిన్'కు సంబంధించిన అధికారిక ప్రకటన వస్తుందా? అఖిల్ నుంచి మాస్ సర్ప్రైజ్ ఎప్పుడు వస్తుందో చూడాలి. కాగా, అఖిల్ కెరియర్‌లో ఇప్పటి వరకు మంచి హిట్ ఒక్కటి లేదు. పెళ్లి తర్వాత అఖిల్ నుండి వస్తున్న తొలి చిత్రం ఇదే కాగా, ఈ మూవీతో మనోడు మంచి హిట్ దక్కించుకుంటాడా, అక్కినేని ఫ్యాన్స్‌కి న్యూ ఇయర్‌లో మంచి ట్రీట్ ఇస్తాడా అనేది చూడాలి.



## అక్షయ్‌కు రెండు డిమాండ్స్.. అందుకే 'దృశ్యం 3' నుంచి అవుట్!

థ్రిల్లర్ మూవీ 'దృశ్యం' సూపర్ డూపర్ హిట్టు. దర్శకుడు జీతూ జోసెఫ్, హీరో మోహన్‌లాల్ కాంబినేషన్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. తెలుగు, కన్నడ, హిందీ, తమిళ భాషల్లో రీమేక్ అయి అక్కడా ఘన విజయాన్ని అందుకుంది. దీంతో 'దృశ్యం' ఫ్రాంచైజీలో రెండవ భాగాన్ని తీసుకొచ్చారు. కాకపోతే 2021లో కరోనా వల్ల మలయాళ వర్షన్‌ను ఓటీటీలో రిలీజ్ చేశారు. ఓటీటీలో కూడా మంచి రెస్పాన్స్ రావడటంతో తెలుగు, హిందీలో రీమేక్ చేశారు. వెంకటేశ్ 'దృశ్యం 2' కూడా అదే ఏడాది ఓటీటీలో విడుదలైంది. అయితే అజయ్ దేవ్‌గణ్ హిందీ 'దృశ్యం 2' మాత్రం 2022లో బాక్సాఫీస్ ముందుకు వచ్చింది. రూ.300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సంచలన విజయాన్ని సాధించింది. ఇప్పుడు' దృశ్యం' మూడో పార్ట్ రాబోతోంది. మోహన్‌లాల్– జీతూ కాంబినేషన్‌లో రాబోతున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే పూర్తయింది. వచ్చే ఏడాది వేసవిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. మరోవైపు హిందీలో అజయ్ దేవ్‌గణ్ 'దృశ్యం 3' షూటింగ్ ఇటీవలే మొదలైంది. టబు, శ్రియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అభిషేక్ పాఠక్ డైరెక్టర్. ఈ మూవీ 2026 అక్టోబర్ 2న విడుదల కానుంది. అయితే ఈ సినిమా నుంచి ప్రముఖ నటుడు అక్షయ్ ఖన్నా తప్పుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈయన 'దృశ్యం 2'లో పోలీసాఫీసర్‌గా కనిపించారు.



## అద్భుతమైన కంటెంట్‌తో 'ఓ అందాల రాక్షసి' స్టోరీ

దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, షెరాజ్ మెహదీ అందరినీ ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన 'ఓ అందాల రాక్షసి' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో విహాన్షి హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురీందర్ కౌర్ నిర్మాతగా తెరకెక్కించిన ఈ మూవీ జనవరి 2న రాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. షెరాజ్ మెహదీ మాట్లాడుతూ .. "ఓ అందాల రాక్షసి' మూవీని జనవరి 2న భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నాను. కొత్త ఏడాదిలో ఓ మంచి సినిమా వస్తుంది. ఈ మూవీలో కృతి వర్మ, విహాన్షి హెగ్డే, నేహా దేశ్ పాండే, అఖిల, గీతా రెడ్డి, స్నేహా, ప్రియా దేశ్ పాల్, సుమన్ గారు, తమ్మారెడ్డి భరద్వాజ్ ఇలా చాలా మంది అద్భుతమైన పాత్రల్ని పోషించారు. మంచి కంటెంట్‌తో రాబోతోన్న ఈ సినిమా ఆడియెన్స్‌కి ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టదు. సందేశాత్మక కథతో ఎంటర్టైనింగ్‌గా ఉంటుంది. ఇందులోని ట్విస్ట్‌లు అద్భుతంగా ఉంటాయి.